రావణుని వద్ద గల కొడుకులు ఉంచే ఏడో యంత్రాన్ని భేదిస్తూన్న ధ్వని వినవచ్చింది. అలాటి వికారమైన రావణుడు మంత్రులతో సహా ఆ పురుషుణ్ణి చూసి గర్జించాడు గట్టిగా.

(సశేషం)

జడ్జింగ్ ది జడ్జెస్

(ప్రొ. ఐక్షీ వ్రాసిన వ్యాసం కుతుంటాన్ని నేను వాడుకుంటున్నాను. కాబట్టి ప్రొ. ఐక్షీకి కృతజ్ఞతలతో)

దేశంలో ఈనాడు న్యాయస్థానాలపట్ల ఆశలూ పెరుగుతున్నాయి. తత్ఫలితంగా న్యాయస్థానాలనూ, న్యాయమూర్తులను విశేషంగా పరిశీలించటమూ జరుగుతున్నది. దానితో అడపాతడపా విమర్శలు కూడా పెరుగుతున్నాయి. ఇది విజ్ఞంగా అభిలషించ తగిన విషయమే.

చట్టాలను గురించివీర్పులు చెప్పేది న్యాయస్థానాలలో అందుకు సహకరించేది న్యాయవాదులు కావచ్చు. కాని అసలా చట్టాలను చేసే లోకోపక్ష. అసెంబ్లీ సభ్యులు మట్టుకు ఎంత మాత్రం న్యాయవాదులు కానవసరం లేదుకదా !

కాబట్టే ఈ విషయాలను మనం దరం ధైర్యంగా చర్చించుకోవచ్చు.

న్యాయవాదిని కాని నాకు ఒక న్యాయవాద మిత్రుడే పర్య బాలా విషయాలను అవగతం చేశాడు.

అమెరికన్ బార్ ఎసోసియేషను వారు 'ది లాయర్స్ మేగజైన్' అని ఒకటి నడుపుతున్నారు. 1986 జూన్ 15 సంచిక ఒక ప్రత్యేక సంచికగా వేశారు. అందులో ఇలా వ్రాశారు: "ది జస్టిసెస్ ఆర్ మోర్ దాన్ జట్స్. దే ఆర్ ఎయిట్ మెన్ అండ్ సిక్స్ వుమన్ హూస్ పర్సనల్ బాల్యూస్ అండ్ పొలిటికల్ వ్యూస్ షేప్ ది వే వుయి లివ్ అవర్ లైవ్స్" అమెరికా సుప్రీంకోర్టులో తొమ్మిది మంది న్యాయమూర్తులుంటారు. మరి విజ్ఞంగా వారేం చెబితే అదే ఆ దేశంలో న్యాయంగా తలమాణి అవుతుంది. కాబట్టే ఆ న్యాయమూర్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది అమెరికన్ ప్రజ.

ఆ సంచికలో అమెరికాలోని తొమ్మిదిమందిన్యాయమూర్తుల తీర్పులనూ, ఆతీర్పులద్వారా వ్యక్తమయ్యే ధోరణులనూ, దృక్పథాలనూ పరామర్శించటం జరిగింది. ఆ రచయితలంతా ప్రముఖ న్యాయశాస్త్రవాద్యులు ఒక్కొక్కరొక్క న్యాయమూర్తి తీర్పులను తీసుకుని పరామర్శించారు.

ఇది విజ్ఞంగా ప్రశంసించతగిన విషయమే.

మనదేశంలో ఇంతవరకు అలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఇప్పుడివ్వడే ఆ దోరణి కనవడుతుంది. ఆ సందర్భంలో ఈ రచయిత దృష్టికి రెండు పత్రిక లొచ్చాయి.

ప్రముఖ న్యాయవాది రామ్‌జెఠ్‌మలానీ అధ్యక్షత నడిచే "ది లా మేగజైన్ - టెక్స్ ఎట్ జ్యూరిస్" అనేది ఒకటి. ఇందులో ప్రముఖ న్యాయశాస్త్రవాద్యుడు ఉపేంద్రబక్షి తరచూ వ్రాస్తున్నారు. ఆయన నడిపే తర్చాసేదికే "జడ్జింగ్ ది జడ్జిస్" (న్యాయ మూర్తులను పరామర్శించటమన్నమాట).

రెండవ పత్రిక "ది లాయర్స్ కనెక్టివ్" అనే పేరుతో ఇందిరా జైసింగ్ సంపాదకత్వం క్రింద నడిచేది.

రెండిటికీ కేంద్రం బొంబాయి నగరమే.

ఇందులోని వ్యాసాలు కొంత సాంకేతిక పరంగా ఉన్నా, ఎక్కువ భాగం నాబోటి సామాన్యునికూడా అర్థమయ్యేటట్లున్నాయి. విమర్శలూ విమర్శగా ఉన్నాయి.

* * *

మన సుప్రీంకోర్టు చాలా శక్తివంతమైన వ్యవస్థ. దానిని కాదనగల శక్తి ఎవ్వరికీ లేదు. 1935 చట్టం ప్రకారం ఏర్పడిన ఫెడరల్ కోర్టు 1950 లో రాజ్యాంగం అమలులోకి రావటంతోనే సుప్రీం కోర్టుగా రూపాంతరం పొందింది. ఒక రచయిత లెక్క ప్రకారం ఫెడరల్‌కోర్టు సరాసరిగా పంచత్సరానికి 28 రోజులు పని చేసిందట. దాని తీర్పులుగా ప్రచురించబడ్డాయి 151 తీర్పులు మాత్రమే.

ఫెడరల్ కోర్టులోని అరుగురు న్యాయమూర్తులు, సర్వశ్రీ కనియా, పఠాన్‌అలీ, పతంజలిశాస్త్రి, మెహర్‌చంద్ మహాజన్, బి. కె. ముఖర్జీ, యస్. ఆర్. దాస్‌లు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులవటం. వారిలో ప్రథముడు కనియా ప్రధాన న్యాయమూర్తి కావటం జరిగింది.

అయితే ఇందులో ఒక విశేషముంది. రాజ్యాంగ రచనద్వారా తమకు సూతనంగా సంక్రమించిన ప్రాతమిక హక్కుల పరిరక్షణకు ఏర్పాటు కావడిన ఒక శక్తివంతమైన ఆయుధంగా సామాన్యప్రజ సుప్రీంకోర్టును చూడసాగింది. దీనితో సుప్రీంకోర్టు భారం విపరీతమైంది. దాని బాధ్యత జాస్తిఅయింది.

"ఇంటరనల్ విజిలెన్సు ఈస్ ది ప్రయిస్ ఆఫ్ లిబర్టీ" అన్నారు వెనుకటి కొకరు. ఈనాడు మనకు "ఇంటరనల్ విజిలెన్సు ఎబౌట్ ది సుప్రీం కోర్టు అండ్ లీగల్ నిస్టమ్ ఈస్ నెసెసరీ" అయింది.

అమెరికాలో న్యాయమూర్తులను పేరుపెట్టి విమర్శించటం పర్వ సాధారణం. ఆ అలవాటు మనకంతగా లేకపోయినా ఉత్తర భారతంలోని ఆంగ్ల దినపత్రికలు ఆ ఒరవడిని కొంత అలవరచు కున్నాయి.

నేనిప్పుడు వ్రాయబోయే సంఘటన సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వెంకట్రామయ్యకు సంబంధించినది. "హిందూస్థాన్ టైమ్సు" న్యాయ సంబంధిత విలేఖరి కృష్ణ మహాజన్ వ్యాసాలు ఆధారంగా వ్రాస్తున్నది.

శ్రీ కృష్ణమహాజన్‌పట్ల సుప్రీంకోర్టుకు గౌరవముంది. ప్రజాహిత వివాద(పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) మైన చామర్స్‌కేసులో. సుప్రీంకోర్టు ప్రొ. ఐక్షీ, కృష్ణమహాజన్‌ను ఒక కమీషనుగా నియమించి ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలకుపోయి అక్కడి చామర్ల జీవన పరిస్థితులను కనుక్కురమ్మనమంది.

శ్రీ వెంకట్రామయ్య కర్ణాటక అడ్వకేట్ జనరల్, తదువాత న్యాయమూర్తి, అక్కడి నుంచి సుప్రీంకోర్టుకు 1979 మార్చిలో వచ్చారు. 1989 డిసెంబరులో రిటైరవుతాడు.

55 సంవత్సరాల లలిత మోహన థాపర్ అనివాహితుడు. థాపర్ కంపెనీల సమదాయానికి అధ్యక్షుడు. ఆయనను తమధ్య విదేశీమారక ద్రవ్యం విషయమైన చట్టాలను ఉల్లంఘించారని అరెస్టు చేశారు. దానితో ఆయన విడుదల కోసం అనేక పోస్టు మోగాయి. సాధారణ అమెరికాలో మన రాయబారి శ్రీ కౌల్ అమెరికాలో ఈ అరెస్టుమీద చాలామర్మలొచ్చాయంటూ పెద్ద టెలెక్స్ వార్త పంపించటం అర్థికశాఖ సంబంధిత అధికారులు తమ చర్యను సమర్థించుకొనటానికి తంటాలుపడుతున్నారట!

ఈ విషయమై మొన్న తలతత్తర పర్యటనలోశ్రీ రాజీవ్‌గాంధీని తలిసిన అనేక మంది పారిశ్రామిక వేత్తలూ ఆశ్చర్యపడ్డారని వార్తలు. (ఒక్క థాపర్ విషయమని కాదు. పారిశ్రామికవేత్తల మీద ఈ మధ్య జరిగిన దాడుల విషయం మొత్తం మీద).

అయితే ఇదంతా ఒకఎత్తు, సుప్రీంకోర్టులో ఈ అరెస్టు తీసివేయటం ఇంకోఎత్తు.

సాధారణ పౌరునిగా నాకు తెలిసిన చట్టాల ప్రకారం ఏ పౌరుని అరెస్టు చేసినా వెంటనే కోర్టు ముందు మేజిస్ట్రేటు వద్దకు వెళతారు - కాదు, కొన్ని ప్రత్యేక వ్యవహారాలలో జిల్లా జడ్జి వద్దకు వెళతారు. అక్కడ కుదరకపోతే హైకోర్టులకు వెళతారు. అంటే అప్పటికే మామూలు దోరణిలో అయితేనెలలు గడుస్తాయి. నగరాలలో జిల్లా జడ్జీల బదులు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు, మెట్రోపాలిటన్ సెషన్సు జడ్జీలు ఉంటారు. (అంత నగరాలలో అలాంటివారు ముగ్గురున్నారని ఒక న్యాయవాద మిత్రుని సమాచారం).

ఇక ఈ వ్యవహారంలో - ఢిల్లీలో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు భరత్‌భూషణ్ సెప్టెంబరు 5 సాయంకాలం థాపర్‌కు బెయిలు విరాకరించారు.

కాని అదేరోజు రాత్రి 11గంటలకు సుప్రీంకోర్టు జడ్జి శ్రీవెంకట్రామయ్య తన ఇంటినుండి థాపర్‌ను బెయిలు మీద విడుదల చేయాలని ఆజ్ఞ జారీ చేశారు. అవుడు థాపర్‌ను విడుదల చేయటం జరిగింది.

పరే రడువాత సుప్రీంకోర్టు స్పెషల్ లీవు పిటీషనును విరాకరించటం, తిరిగి సెషన్సు కోర్టుకు వెళ్ళటం, బెయిలు వ్యవహారాలు మనకనవసరం, అంత ఆసక్తి దాయకం కావు.

ఇందులోని వ్యక్తి ప్రముఖ పారిశ్రామికవేత్త కావటం, అంతేకాక కోశేశ్వరుడవటం, అందులోనూ సుప్రీంకోర్టు వ్యవహరించిన తీరు- ఇవే మనకు అవసరమైన విషయాలు.

— చాణక్య

సైన్సు గ్రంథాలపట్ల అనువాదకుల ఆసక్తి

గ్రంథాల వాదాల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఆలోచనలను మార్పిడి చేసుకోవడం ఇప్పుడు చరిత్రలో మన్నెన్నడూ లేనంతగా అధికమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షకిపైగా గ్రంథాలు తర్జుమా అవుతున్నట్లు కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ వివేదికలో వెల్లడించారు.

ప్రపంచ వ్యాప్తంగా ఏటా 40,000కి పైగా గ్రంథాల తర్జుమా జరుగుతున్నదని అన్ని భాషా గ్రంథాలలోకి ఆంగ్ల గ్రంథాల అనువాదలే అత్యధిక స్థాయిలో జరుగుతున్నాయని; కాత్త పాంస్కృతిక రంగాలకు సంబంధించి ఇంగ్లీషులో వెలువడుతున్న రచనలపట్ల పెంపొందుతున్న ఆసక్తి ఈ ఆధిక్యతకు కారణమని స్టాన్‌ఫర్డు యూనివర్శిటీ వివేదికలో పేర్కొన్నారు.

అంతగా ప్రాచుర్యం పొందని భాషలనుంచి అనువదించిన పుస్తకాలపట్ల కూడా ప్రజలు ఆసక్తి పెంపొందుతున్నట్లు అనువాదాలకై ఎంపికనే అంశాలలో కూడా మార్పులు జరుగుతున్నట్లు ఈ వివేదిక సూచిస్తున్నది. కాత్త విజ్ఞాన రంగానికి సంబంధించిన అనువాదాల సంఖ్య గత 40 ఏళ్ళలో రెట్టింపైంది. అనువాదకుల ఆసక్తిపాహిత్యం, చరిత్రకు సంబంధించిన అంశాల నుంచి సైన్సు వైపునకు మళ్ళుతున్నట్లు ఈ మార్పు విశదం చేస్తున్నది. కాత్త విజ్ఞాన విషయాలకు సంబంధించిన అనువాదాల సంఖ్య హంగరీ, ఇటలీ, స్పెయిన్, సోవియట్ యూనియన్‌లలో బాగా పెరిగినట్టు వివేదిక తెలియజేసింది.

ఇండియా, దక్షిణ కొరియా, నైజీరియా, పెరు, ఫిలిప్పీన్స్‌లలో మతపరమైన రచనలపట్ల అనువాదకులు గణనీయమైన ఆసక్తిని చూపుతున్నట్టు కూడా స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ వివేదికవల్ల తెలుస్తున్నది.

పశ్చిమ యూరోపియన్, నాన్ యూరోపియన్ దేశాలలో ఎక్కువ భాగం ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్ భాషల నుంచి స్థానిక భాషలోకి అనువాదాలు జరుగుతున్నాయి. కాగా అమెరికాలో అనువాదాలు ప్రధానంగా ఫ్రెంచి, జర్మన్, నాన్-యూరోపియన్ భాషలనుంచి చేస్తున్నారు.

"మానవుని సృజనాత్మక విలువలు ప్రాంతీయ, ఆర్థిక, రాజకీయ, సిద్ధాంత పరమైన అంతరాలను అధిగమించి ప్రపంచంలో ప్రతిచోట ఆదరణపొందుతున్నాయి" అని స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ పరిశోధకులు ఈ వివేదికను ముగిస్తూ పేర్కొన్నారు.

-(యు ఎస్ ఐ ఎస్.)

చలపతి-గణపతి — కళాభి



లేఖలు

న్యాయమా ?

కె.పి.యస్.రాజుగారి సేవలు

అర్యా, స్థానిక నెహ్రూ మెమోరియల్ హైస్కూలు లోని తరగతి గదులన్ని అధ్వాన్న స్థితిలో వున్నాయి. అవి ఎప్పుడు పడిపోతాయో అనునట్లుగా వుంది. క్రాఫ్ట్ రూమ్ మరీ అధ్వాన్నంగా వున్నది. వర్షాలు వస్తే నీళ్ళంతయు తరగతులలో ప్రవేశిస్తుంది. సరియైన పిజిక్స్‌ల్యాబ్ కాని కెమిస్ట్రీల్యాబ్ కాని లేవు.

థార్‌పేట మొదటి వార్డులోని థార్‌పేట ఎలిమెంటరీ స్కూలు సంగతి కూడ అదే విధంగా వున్నది. ఒక తరగతి గది మొత్తం కూలి పోయింది. ఈ స్కూలును మరమ్మతు చేయించండి అంటే గోకార్ జెండా ఎలిమెంటరీ స్కూలుకు కాంపౌండ్ గోడ కట్టిస్తున్నారు. ఇది ఎంత వరకు న్యాయము?

ఆర్. అబ్దుల్ వాహిద్ ఇంటి నెం. 604 వార్డు నెం. 1, థార్‌పేట, ఆదోని 518 301

తీరనిలోటు

అర్యా, బడుగువర్గముల ప్రతినిధి, నిరాడంబరుడు కష్టజీవి సదా శ్రామికులకై పోరాడి వారి సంక్షేమమునకు మొక్కవోని విశ్వాసముతో కృషిసల్పిన శ్రీ టి. అంజయ్యగారు స్వర్గస్థులయినారన్నవార్త విని దిగ్భ్రాంతి చెందినాను. అరణాల కూలివానిగా జీవితంప్రారంభించి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన శ్రీ అంజయ్య పదవులకు ఆశించలేదు పదవి అయనను వెతుక్కుంటూవచ్చింది. కేంద్ర కార్మికమంత్రిగా ఉంటూ పార్టీని పటిష్టపరచే బాధ్యత స్వీకరించి ఆ మంత్రి పదవిని వదలిన త్యాగధనుడు. తాను ఎంత ఉన్నతిస్థాయిలో ఉన్నా అరణాల కూలివానిగానే చెప్పుకున్న విగ్రహి. ముఖ్యంగా కోస్తాజిల్లాలలోమహోన్నతులా వ్యాపించి అన్ని వర్గములవారిని దోచుకొంటుండే "డ్రాకెట్" ఆటను అరికట్టించి కష్టించి పనిచేసేవార్కి కడుపునిండా తిండి కల్గించిన మనత శ్రీ అంజయ్యే దక్కిందన్నసత్యం ఎవరూ కాదనలేరు. ఈయన రాష్ట్ర సమైక్యతా మందించి కృతకృత్యులు కావాలని వాంచిస్తున్నాను.

- యస్. జే. పేడిది. కొణితివాడ - 534240.

కర్తవ్యం

అయ్యా, కొండయ్య చౌదరి సిఫార్సులపై శ్రీ త్రిదండి స్వాములవారి వ్యాఖ్యహస్తలీయం. ఈ సిఫార్సులని కూడా మంత్రిధరరావు కమీషన్ సిఫార్సులా లాగ కోర్టుకి లాగడమే తక్షణ కర్తవ్యం.

ఈ సందర్భంలో ఇంకొక చిన్న సూచన. దాదాపు 18వ శతాబ్దం నుంచి క్రైస్తవులు మన పవిత్రగ్రంథాన్ని, అదారాలనూ పురాణాలనూ హేళనగా విమర్శిస్తూ మనలో ఏహ్యభావం కలిగిస్తున్నారు. వారి దుశ్చర్యలను తిప్పికొట్టాలి.

పై రెండు పనులకూ విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు పూనుకోవాలి.

బి.వి.ఎస్. రావు. 1-8-66, చిక్కడపల్లి, హైదరాబాదు.

ఓయిలీసీయిల్

తీర్పునాదే

ఆరుద్ర

(గత సంచిక తరువాయి)

44 ఆ వచ్చిన వ్యక్తి ప్రణయగా రూపీ అయ్యాక కోర్టువారి మామూలు కార్యక్రమం ప్రారంభమైంది.

నిజానికి ఆరోజు వాద ప్రతివాదాలకు అస్కారంలేదు. శివాజీకి విడాకులు పుచ్చుకోవడానికి అభ్యంతరం లేదు. ప్రణయది బలమైన కేసు. ఆమె మూడేళ్ళ క్రితం కంజాగరీరైట్సుకోసం పిటిషన్ పెట్టుకుంది. భర్త తన అంద పిహీనతకు తృణీకరించాడనీ తనను తన భర్తవద్దకు పంపాలనీ కోరుకుంది. అప్పుడు శివాజీ కోర్టుకు స్వయంగా హాజరుగాకపోయినా ఆమెను వదిలేసిన కారణాన్ని వొప్పుకున్నాడు. అతని కారణంలో మానవత్వం లోపించినందున కోర్టువారు అతడ్ని మందలించి ఆమెకు డిక్రీ యిచ్చారు.

అలా డిక్రీ వచ్చాక పన్నెండు మాసాలు అతడు తనను తీసుకువెళ్ళలేదు కాబట్టి ఆమె విడాకులు మంజూరుచేయమని కోరుకుంది.

అరోజుతో ఆమెకు విడాకులు లభించనున్నాయి.

శివాజీ కూడా వచ్చాడు. వస్తాడని తెలుసు ఆమెకు. తన యెదుటగా టోపులో విల్చున్న ప్రణయను చూచి ముందుగా అతనికి మతిపోయింది.

మళ్ళీ మళ్ళీ చూశాడు ప్రణయను.

ఏ ప్రణయ ఆ ప్రణయా?

అలనాడు పెళ్ళిచూపులలో మనసునిగ్గుల దొంతరల మధ్య చిన్నిచూపు విసిరి తన హృదయాన్ని కొల్లగొట్టుకున్న ప్రణయ ఆమె.

తన ప్రణయ సామ్రాజ్యాధి దేవతగా అంగరారిన ప్రణయ ఆమె.

క్షణమొక అనుభవంగా, ఆనందమే పూపిరిగా తనను బాగరంజకుడ్ని చేసిన ప్రణయ ఆమె.

ఆమె తన హృదయ స్పందన.

ఆమెతన ప్రణయ.

ఆ ప్రణయ లేకనే యిన్నాళ్ళు జీవితం కీటలుబారింది. హృదయంలోని సవరసాలు యెండిపోయాయి. ఎందరిలోనో ప్రణయను వెతుక్కోవాలని ప్రయత్నించి విఫలమయ్యాడు.

ఆ ప్రణయ. తన ప్రణయ జీవన కలశంలో విషాదం నిండి, తను యీ జీవితాంతానికే పోగొట్టుకున్నాడనుకున్న ప్రణయ మళ్ళీ దొరుకుతుందని అనుకోలేదు.

ఆ ఆనందోద్వేగంతో అతడు కొద్దిసేపు మాట్లాడలేకపోయాడు.

జడ్జీ విడాకుల్ని మంజూరుచేయమని నోట్సు రాసుకుంటున్నప్పుడు 'నో... నో..." అని కోర్టు హాలంతా దద్దరిల్లిపోయేలా పెనుకేక వేశాడు.

ప్రణయ నిశ్చల్లంగా నవ్వింది.

ఆమె కోరుకున్నది అదే.

అందుకే ఆమె అంత వుల్లాసంగా వుంది.

జడ్జి కళ్ళకోడులోనుండి శివాజీని పరికించి చూశాడు.

"నాకు విడాకులవద్దు. నాకు ప్రణయ కావాలి" అన్నాడు శివాజీ ఆవేశంగా.

అక్కడున్న అంతమందిలోనూ అతని ఆవేశంలో పరిచయంవున్న వ్యక్తి ప్రణయ వొక్కరే, ఆమె అతని ఆవేశానికి బొంగిపోలేదు. తనను కోరుకుంటున్నాడని మురిసిపోలేదు, అతడిలో యెగసిపడిన యెన్నెన్ని ఆవేశాలనూ, ఆగ్రహాలను తట్టుకుందో ఆమె చిన్నిగుండెకుమాత్రమే తెలుసు. ఏ మాత్రం కలింతకుండా అతడ్ని చూచింది.

జడ్జి ప్రణయ దెసకూస్తూ "అమ్మా మీ భర్త శ్రీ. శివాజీ మీకు విడాకులు వద్దంటున్నాడు. మిమ్మల్ను [illegible] వున్నాడు. మీరు యీ విడాకుల దరఖాస్తును రద్దుచేసుకుని అతనితో వెళ్ళవచ్చును. వివాహ హక్కులు పునరుద్ధరింపబడ్డాయి. మీ కిష్టమేనా?" అన్నాడు.

కోర్టులో దిగురాకు సేలరాలినా వినబడే నిశ్శబ్దం అవహించింది. కళకళా. నీలిమలోలా మారిన యీ మలుపును కుతూహలంగా గమనిస్తున్నారు అందరూ. ప్రణయ యెదుటగా వున్న శివాజీని చూచింది. గతించిన మధుర ప్రణయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోమంటున్నాయి అతని కన్నులు. భవిష్యత్తును గూర్చి యెన్నో వూసులు చెప్పాయి అతని చూపులు. అతడు మళ్ళీ తన కొంగువట్టుకు తిరిగే శివాజీ అవతారం యెత్తాడు.

(ఇంకావుంది)

దినఫలం

3-11-1986 సోమవారం శక సం. 1908 - కార్తికం - 12

మేషం — అనవసరంగా తగాదాలు రావచ్చు. ఇవ్వవలసినవాండ్లు డబ్బు యివ్వనందున యిరుకు యిబ్బందులతో బాధ పడుతారు. ఒట్టి మాటలతో కాలక్షేప మవుతుంది.

వృషభం — స్థిరచరాస్తులను గూర్చిన యిబ్బందులుంటాయి. చెప్పినమాట నెరవేర్చలేకపోతారు. అందువలన కొంత అనానుకూలత ఏర్పడుతుంది. అడినమాట తప్పినవారితో కీచులాట.

మిథునం — సాహితీరంగాన బాలమందికి అనుకూలత. కొందరకు దూరదేశ ప్రయాణాలు తగులుతాయి. విరోధుల గొడవ కొందరకు చెప్పదగిన అంశం. ఆరోగ్య లోపమున్నది.

కర్కాటకం — లేనిపోని తగాదాలుంటాయి. రావలసినడబ్బు అందదు; అందువలన చికాకులుంటాయి. మాటకు విరోధంగా ప్రవర్తించేవారుంటారు. అప్పు చెల్లించవలసిన యిబ్బంది.

సింహం — అప్పిరంగాలలో చికాకు ఉంటుంది. అడిగినవారికి జవాబు చెప్పలేక యిబ్బంది పడుతారు. అనుకోకుండా బంధువులు యింటికివస్తారు. వారికై శ్రమపడారు.

కన్య — రాజకీయంగా బాగుండదు. అనవసరంగా మాటలు పడవలసిన అగత్యముంటుంది. ప్రసిద్ధులతోనో, ధనవంతులతోనో లేనిపోని పేచీలు రావచ్చు.

తుల — దొంగతనానికి అస్కారమున్నది. పోయినగల వస్తువులు విక్రయించవలసిన పరిస్థితులుంటాయి. అలాయిలా తిరుగుతూ వస్తువులు పోగొట్టుకోవచ్చు.

వృశ్చికం — లేనిపోని వ్యవహారాలలో తల దూర్చవలసిన అగత్యం ఏర్పడుతుంది. రాగలదన్న పైకం అందక యిబ్బంది. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడినా ప్రయోజన శూన్యం.

ధనుస్సు — రాజకీయంగా మేలుగాదు. ఆలాంటివారి పరిచయంకూడా అక్కరకురాదు. కాని వాదున్నాడు. గమనించి మెలగాలి. స్థితియందు మెరుగు కనిపిస్తుంది.

మకరం — స్త్రీలతో తగాదాలు రావచ్చు. కొందరకు, కొందరకు కళత్రంగాన చిక్కిన అవకాశాలు జారిపోవచ్చు. పెద్దలతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయోజనా రహితం.

కుంభం — తెచ్చిన వస్తువులో, కొనుక్కున్న వస్తువులో లాభదాయకం కాకపోవచ్చు. రాజకీయ వాదులతో కీచులాటలు రావచ్చు. కాని వాదున్నాడు. జాగ్రత్త.

మీనం — అయోజు ఆశించినంత లభించి, అనుకొన్న పనులు నులువుగా నెరవేరుతాయి. ఇంట శుభం జరిగే అవకాశమున్నది. గమనించి మెలగి, మేలు పొందండి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

డాక్టరు చెబుతున్నారు

ఆస్తమా - 1

ఆస్తమా రోగాన్ని గురించి వినని వారుండరని నాఅభిప్రాయం. చాలామంది ఈ రోగం ఉన్నవారిని, రోగం వచ్చినప్పుడు వాడు పడే అవస్థనీ చూసే ఉంటారు.

'ఆస్తమా' అనేది మామూలుగా వాడుకలో ఉన్నా, వీలానికి అది బ్రాంకియల్ ఆస్తమా; కార్డియాల్ ఆస్తమా అని హృద్రోగానికి సంబంధించి మరొక రోగ లక్షణం ఉంది.

బ్రాంకియల్ ఆస్తమాలో గాలిగొట్టాలు ఒట్టుండి ముడుచుకుపోవటం, తద్వారా గాలి వ్యాపం తగ్గి, రోగికి ఊపిరి వదలటానికి కష్టమై అయాసంరావటం జరుగుతుంది. పన్నాని ద్వారంగుండా గాలి పోవటంవల్ల ఊపిరి వదిలే సందర్భంలో కొన్ని శబ్దాలు వినిపిస్తాయి.

10 సంవత్సరాల వయస్సు వరకు ఈ రోగం పురుషులలో అధికంగా కనబడుతున్నది. అన్ని వయస్సుల వారినీ పరీక్షించి చస్తుడు స్త్రీలలో ఈ రోగం కొద్దిగా ఎక్కువేమో నపిపిస్తుంది.

పెద్ద వారిలో ఈ రోగం ఒకశాతం వారిలోను, చిన్నవారిలో 1.5 నుంచి 2 శాతం వారిలోను ఉన్నట్లు విదేశాల రిక్కలు తెలియ జేస్తున్నాయి.

మన దేశంలో ఈ రోగం మూలాన ఎందరు బాధింప బడుతున్నదీ చెప్పటం కష్టం. రోగాలను రిజిష్టర్‌లో సరిగా నమోదు చెయ్యక పోవడమే దీనికి కారణం.

మగ వారిలో 90 శాతం వారిలో ఈ రోగ లక్షణం 35 సంవత్సర వయస్సుకి మునుపే ప్రారంభ మవుతుంది. అందులో కూడా 15 సంవత్సరాలోపున 30 శాతం వారికి వస్తుంది. స్త్రీలలో 40 శాతం వారికి మాత్రం ఈ రోగం 15 సంవత్సరాకి ముందు రావటం జరుగుతుంది. స్త్రీలలో వయస్సు మీరిన వారికి ఈ రోగం ఎక్కువగా రావటం గమనించ తగ్గ విశేషం.

ఆర్థిక స్థోమతు అధికంగా ఉన్న కుటుంబాలలోని పిల్లలకి ఈ రోగం ఎక్కువగా తప్పుతుందని బ్రిటన్‌లోని వైద్యుల అభిప్రాయం. ఆస్తమారోగం ఉన్నవారు మామూలు వారికన్నా మరుగైనవారు, తెలివిగలవారు అనేది వాడుకలో ఉన్నా, అది నిరూపింపబడని విషయం.

ఆస్ట్రేలియా దేశంలో జరుపబడిన సర్వేలో 64 శాతం రోగులకి ఈ రోగం అలర్జీ (శరీరానికి పడని వస్తువులు బయటినుంచి శరీరానికి రావటం) వల్ల ఏర్పడినదనీ, మిగతావారికి వారి శరీరంలోని కారణాల వల్లనే ఆస్తమా రావటం జరిగిందని తెలియవచ్చింది.

ఈ రోగంవల్ల ఏర్పడే అవస్థ చాలా ఎక్కువ. ఈ రోగంవల్ల మాత్రమే మరణాలు సంభవించటం తక్కువ.

రోగ కారణాలు

గాలిగొట్టాలలోని కండరాలు ముకిలించుకోవటం ముఖ్యమైన మొదటి కారణం. ఇలా ముకిలించుకోవటం శరీరానికి పడని వాటి ప్రభావం వల్ల జరుగుతుంది. ఇలా తరచూ ముకిలించుకోవటం వల్ల ఆ కండరాలు మామూలు వారిలో కన్నా దళంగా ఉంటాయి.

గాలి గొట్టాలలోపలి మ్యూకస్ పొర. వాయటం రెండవ ముఖ్య కారణం అవుతుంది.

గాలి గొట్టాలలో ఎక్కువగా తయారయ్యే కఫంవల్ల అవరోధం ఏర్పడటానికి అవకాశాలు ఎక్కువ. గాలిగొట్టాలలోని కండరాలు ముకిలించుకోవటం తద్వారా కఫం బయటికి విసర్జింపబడక లేకపోవటమే ఇలా జరగటానికి కారణం

పై మూడు రకాల కారణాలు ఎంత వరకు ఈ రోగ లక్షణం ఏర్పడటానికి దోహదం చేస్తాయనేది ఊహించలేని దయినా, కండరాలు ఉన్నట్లుండి ముకిలించుకోవటం వల్ల శ్వాస పడలటానికి అవరోధం ఏర్పడుతుందని స్పష్టంగా చెప్ప వచ్చును.

ఈ రోగాన్ని గురించిన ఇతర వివరాలను రోగానికి దోహదం చేసే బాటి వివరాలను వచ్చేవారం పరిశీలిద్దాం !

-డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

డయిలీ సీరియల్

తీర్పునాదే

ఆరుద్ర

(గత సంచిక తరువాయి)

44 ఆ వచ్చిన వ

గతాన్ని విస్మరించిన జాతికి భవిష్యత్తు మృగ్యం: ఎన్టీఆర్

హైదరాబాద్, నవంబర్ 2: [illegible]ణాన్ని విస్మరించినజాతికి భవిష్యత్తు [illegible] ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తెలియ జేశారు. రాష్ట్రావతరణ దినోత్సవాలలో భాగంగా హుస్సేన్‌సాగర్ శనివారం ఇక్కడ పమిపాల ప్రదర్శించిన విగ్రహాలను ఆవిష్కరించే సందర్భంలో ఏర్పాటయిన సభావేశాన్ని అధ్యక్షత వహించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

తెలుగువారికున్న వైభవోపేత చరిత్రను ఈ విగ్రహాలు యువతరానికి గుర్తు చెస్తుంటాయని ఆయన తెలిపారు.

అంధ్రప్రదేశ్ ఆణిముత్యాలుగా వెలుగొందిన మహనీయుల విగ్రహాలను ఇక్కడ ప్రతిష్ఠించారు. శ్రీకృష్ణదేవరాయలు ఒక శతాబ్దానికి చెందిన శాలివాహనుడి దగ్గరనుండి విన్న మొన్నటి శ్రీ శ్రీ వరకూ వలువురు వ్యక్తుల విగ్రహాలు ఇక్కడ వెలిశాయి.

క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో ఆంధ్ర మహాసామ్రాజ్యాన్ని స్థాపించిన శాతవాహనుని మొదలు మొన్న మొన్నటి అభ్యుదయ సాహితీమూర్తి, నవకవితా ప్రవర్తక శ్రీ శ్రీ వరకు అనేక మూర్తులు మన ఎదుట సాక్షాత్కరించి బద్ధాయని ముఖ్య మంత్రి పేర్కొన్నారు. ఈ మూర్తులకు జాలాకు మహా నీయుల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ శ్రీ రామారావు ఇలా తెలియజేశారు.

సాహితీ సమరాంగణ సార్వభౌమ, కర్నాటాంధ్ర సమన్వయ విశ్వవిస్ఫూర్తి, శ్రీకృష్ణదేవరాయలు, అరిసిర భయంకర రుద్రస్వరూపిణి రుద్రమదేవి, రామన్నకు ముత్యాల తలంబ్రాలుపోసి, మత సామరస్య భావోద్దీపనకు, ప్రేరణ కర్తగా నిలిచిన గోలకొండ పాదుషా తానీషా, అర్థజన విశ్వబోధకుడు అవధూత వంశపారంపర్యుడు సమసమాజ సమన్వయ సిద్ధాంతానికి వారసుడు మహబూబ్ అలీఖాన్.

ప్రథమాంధ్ర మహాకావ్య నిర్మాత నన్నయభట్టు, తెలుగుమహిళాకావ్యాన్ని పుటికి పుచ్చుకున్న తిక్కన, ఆశేష ఆగమ శాస్త్రవేత్త పోతులూరి వీరబ్రహ్మేంద్ర, ఆంధ్ర మహాభాగవతకర్త పోతన, రామాయణ కావ్య రచనా రసధుని మొల్ల, ఆదుకవికాంధ్ర కవితా పైతామహుడు గురజాడ, నవయుగ కవిచక్రవర్తి జాషువా, రాజా, త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, సంపాదకీయ స్వాతంత్ర్యానికి చైతన్యాన్ని కలిగించిన ముట్నూరి కృష్ణారావు, సురవరం ప్రతాపరెడ్డి వంటి రాజకీయ నేతృవులు.

విద్య వరిపాలనా రంగంలో దిట్ట వి. ఆర్. రెడ్డి వేదాంత విజ్ఞానశిఖరం పర్వేవల్లి రాధాకృష్ణన్ వంటి వేదవేదాంత పారంగత విజ్ఞానవేత్తలు.

ఆంధ్ర నాటక రంగ ప్రవర్తకుడు కన్యాశుల్కం రామకృష్ణ, అపర భగీరథుడుగా తెలుగువారు ప్రాతి గాంచిన సర్ ఆర్థర్ కాటన్ వంటి మహా మహులు ఈ నేల వేదికం మీద వీరాదుగా నిలబడి వీరోచితమైన, వీరోచిత, విజయాన్ని జరిపాల, శతాబ్దాల తరబడి తరిగిలి చూడమంటున్నాడు. మన మనోఫలకములతో దారిరత్న విధాన సందర్భంలో వారసత్వంగా వారు మనకు మిగిల్చిపోయిన విశాలమైన

(2 వ పేజీ చూడుడు)

2 చోట్ల పన్ను విధింపు నివారణకు బారత్–హంగేరి మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 2:

రెండు చోట్ల పన్ను విధింపబడకుండా నివారించడానికి ఉద్దేశించబడిన ఒప్పందంపై భారత్, హంగేరీలు గురువారం సంతకాలు జరుపుకున్నాయి. ఉభయ దేశాల సహకారించుకునే కొత్తరంగాలను గుర్తించడమైనది.

భారత్–హంగేరీ సమిష్టిసంఘం మూడు రోజుల సమావేశాలు గురువారం సాయంత్రం ముగిశాయి. సమావేశం అనంతర ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. సమిష్టి సంఘం సహాధ్యక్షులైన కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ జె. వెంకటరావు, హంగేరీ ఆర్థిక మంత్రి డాక్టర్ ఇస్త్వవన్ హెజెస్యీలు ఒప్పందంపై సంతకాలు చేశారు.

శ్రీ రావు విలేకరులతో మాట్లాడుతూ ప్రారంభంలో 600 మారుతికార్లు కొనుగోలు చేయడానికి హంగేరీ అంగీకరించినవి, చివరకు వదివేల మారుతికార్లను కొంటుందని చెప్పారు. ఈ కార్ల ఎగుమతికి సంబంధించిన ఒప్పందంవచ్చేనెలలో జరుగుతుందని ఆయన తెల్పారు.

రాబోయే ఏడాది మధ్యలో సుమారు 600 మారుతికార్లు రవాణా చేయబడతాయని మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. వి. దర్గని తెల్పారు.

డాక్టర్ హెజెస్యీ రెండురోజుల పర్యటన తన ప్రతినిధివర్గంతో కలసి మారుతి ఫాక్టరీని సందర్శించారు. ఆయన మారుతి కార్ల ఉత్పత్తి విధానం టెక్నాలజీ అనుసరించి ఎంతో ముగ్ధుడని చేసినట్లు చెప్పారు.

భారతదేశం హంగేరీ నుండి డి. 2 కోట్లు విడుదలచేసే విద్యుత్ పరికరాలను దిగుమతి చేసుకుంటుందని శ్రీ రావు చెప్పారు.

బస్సు లూటీచేసిన దొంగల ముఠాకోసం గాలింపు

కడప, నవంబరు 2

ఇటీవల ఎర్రదుగరమను సమీపంలో విజయవాడ – బెంగుళూరు ఎ. పి. ఎస్. ఆర్.టి.సి. బస్సును కొన్ని లారీలను అటకాయించి లూటీచేసిన ఏడుగురు సభ్యుల ఐందిపోట్ల ముఠాను పట్టుకోవడానికి పోలీసు అధికారులు కడ్డి బి ఏ ల్ ఇంటెలిజెన్స్ పోలీసులను అప్రమత్తంజేసి సాయుధ బృందాలను నియోగించారు.

ఈ లూటీ గత గురువారం జరుగగా ఐదుగురు ఐందిపోట్ల ముఠా బస్సు ప్రయాణీకులు, సిబ్బందిని దోచుకున్నది. రు॥ 18 వేలకు పైగా నగదు, వస్తువులు తీసుకొని పారిపోయింది. వీరందరూ 25–30 ఏళ్ళ లోపువారు వారు బస్సు, లారీలను ఆపు చేయడానికి రోడ్డు మీద పెద్ద బండ రాళ్ళను అడ్డం పెట్టారు.

వారు బనియన్లు, నిక్కర్లు వేసుకున్నారు, వారివద్ద కర్రలు, కొడవళ్ళు ఉన్నాయి. బ్రహ్మంగారిమఠం పోలీసులకు సమాచారం చేశారు.

రమేష్ కృష్ణన్‌కు హాంగ్‌కాంగ్ టైటిల్

హాంగ్‌కాంగ్, నవంబరు 2:

ఏకో సూపర్ చెస్సిన్ టోర్నమెంటులో రమేష్‌కృష్ణన్ ఇంటర్నేషనల్ మాస్టర్ అండ్ ఏ గోమీతోను ఓడించి 2 లక్షల హాంగ్‌కాంగ్ డాలర్లను గెలుచుకున్నాడు.

విదేశీ భారతీయుల నిధులు రాబట్టాలి

హైదరాబాద్, నవంబర్ 2:

విదేశాలలోని విదుల ను రాబట్టాలని పెట్టుబడి సంస్థలను వైశ్యాయాలు చేస్తున్నారు శ్రీ రమేష్‌గెల్లి కోరారు.

ప్రగతిపథానికి పెట్టుబడి సంస్థల దోహదంపై ఒక గోష్ఠిలో మాట్లాడుతూ ప్రవాస భారతీయులు 120లక్షల మంది వద్ద కనుమరుగు 800 బి. డాలర్లు పెట్టుబడి వున్నాయని వాటిని రాబట్టే అవకాశాలు లేకపోలేదు కనుక తెలిపారు. భారత–అమెరికా వాణిజ్య మండలి రాష్ట్రశాఖ ఆధ్వర్యాన యాగోష్ఠి జరిగింది.

దేశంలో బాంకులు 86–87లో రు॥ 15 వేలకోట్లు డిపాజిట్లుగా సేకరించబడినాయని ఇందులో రు. 8000కోట్లు సేకరణ జరిగిందని చెప్పారు.

ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 2:

రంగారెడ్డి జిల్లా రామకృష్ణాపురం మండలంలోని బాలాజీ నగర్‌లో లోను విద్యాసంస్థ ఆధ్వర్యంలో నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిగింది. వరకు శ్రీ వి. వరవిజహారావు అధ్యక్షత వహించారు. మాజీ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. శ్రీధర్ తదితరులు ప్రసంగించారు. లోను విద్యాసంస్థ తరపున శ్రీ కాళిదాసు స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలిపారు.

విద్యావ్యాప్తి వారోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 2:

విద్యావ్యాప్తికి, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు నవంబరు 17 నుండి 23 వరకు అంతర్జాతీయ వారోత్సవాలు నిర్వహిస్తామని అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రేవన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్. లక్ష్మీ నారాయణ తెలిపారు. నవంబరు 17వ తేదీని అంతర్జాతీయ విద్యార్థి దినంగా పాటించాలని అంతర్జాతీయ విద్యార్థి యూనియన్ నిర్ణయించింది.

సిక్కుల ప్రదర్శనకు బారత్ నిరసన

న్యూయార్క్, నవంబరు 2:

ప్రవాస భారతుల పెరేడ్‌లో, ఖలిస్థాన్ జండాలో కొందరు సిక్కులు పాల్గొనడానికి అనుమతించినందుకు పెరేడ్ ఆర్గనైజర్లకు భారత రాయబారి తమ తీవ్ర నిరసనను తెలియ చేశారు.

అల్లూరిసీతారామరాజు విగ్రహ ప్రతిష్ఠను హర్షం

హైదరాబాద్, నవంబరు 2:

టాంక్‌బండ్ పై అల్లూరిసీతారామరాజు విగ్రహాన్ని ప్రతిష్ఠించినందుకు ప్రభుత్వ జ్యోతి అల్లూరిసీతారామరాజు ట్రస్టు చైర్మన్ శ్రీ కె. జానకిరామరాజు హర్షం ప్రకటించి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

జపాన్ కల్చరల్ సెంటర్

హైదరాబాద్, నవంబరు 2:

నవంబరు 3వ తేదీన హైదరాబాదులో "జపాన్ సాంస్కృతిక కేంద్రం" నెలకొల్పుతామని భారత–జపాన్ స్నేహ సంస్థ కెత్తారి జనరల్ డా॥ బి. కృష్ణం రాజు తెలిపారు.

ఇండియాలో జరిగే జపాన్ ఉత్సవం లో పాల్గొనడానికి వచ్చే జపనీస్ కళాకారులు, సభ్యే సంవత్సరం హైదరాబాదుకు వస్తారని ఆయన అన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, నవంబర్ 2:

జాయింటవేసిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం నవంబరు 3వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు డాబాలిపాలోని పాత ఎం. పి. హెచ్ కార్యాలయం హాలులో జరుగనున్నదని పి. ఆర్. వో ప్రకటించారు.

కాంగ్రెసువాదులసమష్టికృషి: జలగంపిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2:

[illegible] కాంగ్రెస్ పార్టీని గడ్డెనెక్కించడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ శ్రీ జలగం వెంగళరావును సన్మానించిన సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ పై విధంగా పిలుపునిచ్చారు. "మహాత్మాగాంధీ కాలంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపులుండేవి కావు. అయితే ఇప్పుడు ఆ గ్రూపులన్నింటిని విస్మరించి పార్టీ పటిష్టతకు అందరూ కృషి చేయాలని శ్రీ రావు చెప్పారు.

"ప్రజలందరి కలిసికట్టుతనానికే ప్రజాస్వామ్యవాదులు 'నా పిలుపు ప్రకారం' అనగా మూడేళ్ళ క్రితం పద్నుంచేసి జరిగిన దేశం అట్లా తగులబెట్టి వుండేది అన్నట్లో తెలుగుదేశంలో అంత మిమిషం..ఇప్పుడో ఆ పిలుపుకు అనగా జరిగిన చూస్తున్నారు. దీన్నిబట్టి ప్రజల్లో గొందం సంపాదించుకోవాలని, అన్ని రంగాలలో యువకులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఎ.ఐ.సి.సి. మాజీ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచడానికి కృషి జేయమని విజ్ఞప్తి చేశారు.

కాసు వరలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. జాగారెడ్డి మాట్లాడుతూ దిగువతుల స్థాయిలుంచి ఎగువతుల స్థాయికి పరిశ్రమల కాక ఎదగవలసిన అవసరము వున్నదని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరుగు పడిందని కూడా ఆయన అన్నారు.

గ్రామాలలోకి కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచాల్సిన అవసరం వున్నదని పి.సి.సి సంయుక్త కార్యదర్శి శ్రీ బి. హనుమంతరావు ఉద్బోధించారు. పర్వతాల సి. జగన్నాథరావు. జి. వెంకట స్వామి. మహమ్మద్ షా, రాయపాటి సాంబశివరావు, కె. రోశయ్య. మల్లు అనంతరాములు ప్రభృతులు శ్రీ వెంగళరావును అభినందిస్తూ ప్రసంగించారు.

పారిశ్రామిక విప్లవం రావాలి : జలగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2

ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి దేశంలో పారిశ్రామిక విప్లవం రావాలని కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు పేర్కొన్నారు.

దేశజనాభాలో అధికభాగం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని వారిలో కనీసం సగంమందిని పారిశ్రామిక రంగానికి మళ్లించాలని కాంగ్రెస్ (ఐ) న్యాయ వాదుల విభాగంవారు ఆయన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ చెప్పారు. దేశాభివృద్ధికి అన్నిరంగాలలో నాణ్యత అవసరమని ఆయన అన్నారు. హరిత విప్లవం రావడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి మూడేళ్ళపాటు దేశమంతటికి సరిపడేంత పెరిగిందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ముందుముందు కాంగ్రెసుకు మంచి రోజులు రానున్నాయి అని ఆయన అన్నారు.

కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ పులిపాటి నరసింహరావు మాట్లాడుతూ శ్రీ వెంగళరావు దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లగలరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కోరాడు. మూడవ పార్టీల నిర్వహణలో శ్రీ వెంగళరావుకు విజయం చేకూరాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ శ్రీ వెంగళరావు దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లగలరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సినీ పరిశ్రమ అపూర్వ ప్రదర్శన

బొంబాయి, నవంబర్ 2:

రాష్ట్ర ప్రభుత్వం సినీపరిశ్రమపై విధిస్తున్న పన్నుల విధానానికి నిరసనగా మహారాష్ట్ర సినీ పరిశ్రమ దీపావళినాడు ఒక అపూర్వ మౌన ప్రార్థనా ఊరేగింపు" నిర్వహించింది. దక్షిణబొంబాయిలో ఒపేరాహౌస్ నుండి మధ్యాహ్నం 2.30 కు బయలు దేరిన ఊరేగింపు మహాలక్ష్మి ఆలయానికి 5.30కు చేరి, అక్కడ మౌన ప్రార్థనలు నిర్వహించడంతో ముగిసింది.

ప్రదర్శనకు మహారాష్ట్ర చిత్ర పరిశ్రమకు మూల స్థంభాలైన శ్రీ వి. శాంతారాం, ఎం. వి. శ్రీ సునీల్ దత్ అధ్యక్షత వహించారు. ప్రముఖ నటీనటులు, రాజేష్ ఖన్నా, రాజ్ బబ్బర్, మిథున్ చక్రవర్తి, స్మితాపాటిల్, ప్రాణ్ పూనం ధిల్లాన్, వర్షాలతో పాటు అనేక మంది విద్యార్థులు, దర్శకులు, టెక్నిషియన్లు, ఎగ్జిబిటర్లు, సాంకేతిక సిబ్బందులు, సినీ కార్మికులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అనేక మంది నల్ల దుస్తులు ధరించారు. మీరిన వారు చేతికి నల్లగుడ్డతో బాంధులు ధరించారు. సినీ పరిశ్రమ యావత్తు దీపావళి 'బ్లాక్ డే'గా పాటించారు.

ఇది ఇలా ఉండగా ప్రముఖ సినీ నటుడు జాకీష్రాఫ్. చిత్ర పరిశ్రమ బంధుత మద్దతుగా అమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు.

4న పార్లమెంటులోని ప్రతిపక్షాల నాయకులతో రాజీవ్ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 2:

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే రోజు నవంబరు 4న పార్లమెంటులోని ప్రతిపక్షనాయకుల సమావేశాన్ని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఏర్పాటు చేశారు.

సమావేశానికి హాజరు కావలసిందిగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్.కె.ఎల్. భగత్ ఉభయ సభలలోని వివిధ ప్రతిపక్షాల నాయకులకు ఆహ్వానాలు పంపారు.

సమావేశానికి స్థిరమయిన ఎజెండా ఏదీ లేదు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సమావేశంలో చర్చకు రావచ్చును.

కిష్ట్వార్‌లో కొట్టాట: నిషేధాజ్ఞలు

జమ్మూ, నవంబరు 2:

దోడా జిల్లా కిష్ట్వార్‌లో కొన్ని ప్రాంతాలలో రెండు వర్గాల మధ్య సంఘర్షణ చలరేగిన విషేధాజ్ఞలు జారీ చేశారు.

ఈ సంఘర్షణ సందర్భంగా అదుపు తప్పి ఆరెస్టు చేసినట్లు పోలీసు సెప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె. సూరి తెల్పారు.

మహిళపై బాణామతి: మాంత్రికుడికి దేహశుద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2

మూగర్వంలో లంకెబిందెలు దిక్కులాయనే బలోపాలకి లభించు ఒకమహిళను బాణామతికి గురిచేసి వగ్నంగా త్రిప్పించిన మాంత్రికుణ్ణి, మరోఇద్దరిని ప్రజలే దేహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించిన సంగతి తెలియ వచ్చింది.

ఈ బాణామతి ప్రయోగం మెదక్, రంగారెడ్డి జిల్లాలలో మారు మూల గ్రామాల్లో జరుగలేదు. కర్నూలు పట్టణంలో బండిమెట్ట వీధిలో జరిగిన సంఘటన ఇది. రహస్యమే రెండేళ్ళ క్రితం వాగేశ్వరరావు అనే లారీడ్రైవర్ తన ఇద్దరు పిల్లలు, భార్యతో కలిసివచ్చి బండిమెట్టలోని ఒక ఇంట్లో అద్దెకున్నాడు. అతని ఇంటి పక్కనే ఎద్దులబండి తోలే గడ్డి శంకరయ్య వున్నాడు. ఆ శంకరయ్యకు ఎవరు చెప్పారో ఏమోగాని తన ఇంట్లోలంకెబిందెలు వున్నాయనే నమ్మకం కలిగింది. ఆ నమ్మకానికి మరో ఇద్దరు వ్యక్తులు అండం పోసి లంకెబిందెలు దొరకడం రాగానే సగం సగం పంచుకుందామని కూడ బలుకుతున్నారు అంటే సమయంలోనే వారికి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొత్త కొత్త ప్రాంతాలకి చెందిన మాంత్రికుడు సర్వింహారెడ్డితో పరిచయమయింది. అతను అదిపొదడపొ బండిమెట్ట వీధిలోని వారికి తాయెత్తులు వేయడం, చిట్కా వైద్యం చేయడం జరుగుతుంది.

ఒకసారి తన భార్య కు మత్తు చేయడంతో వైద్యం చేయమని శంకరయ్య ఇంటికి పిలిచి సర్వింహారెడ్డిని కోరాడు వాగేశ్వరరావు. దాంతో అతనే వారిని పరిచిస్తూ ఇతరులు వున్నదని చెప్పి సర్వింహారెడ్డి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడట. ఈ విషయాన్ని ఆ తరువాత శంకరయ్య చెబుతూ నేను ఎవరు పట్టుచేస్తే లంకెబిందెలు తేలిగ్గా దొరికిపోతాయని చెప్పారట. దాంతో వీరంతా సంబరపడిపోయి 'పైదళం' పేరిట వాగేశ్వరరావు భార్య పై మంత్రాలు తంత్రాలు ప్రయోగించటం మొదలెట్టారట.

తంత్రాగ్రహణంనాటి ఉదయం అమెబిందెల్లో మగ్గుపేసి రతీపూజకూడా జరిపారట' అరోజారాత్రే అనిదరాత్రి 11గంటల సుంచి భయంకరమయిన కేకలు వేసూ వస్త్రంగా వీధులంతా తిరుగుతూ "శంకరా ఎక్కడరా లంకెబిందెలు అనిఅరవటం జరిగింది. ఈ వ్యవహారాన్ని చూసిన ఆ వీధిలోని ఇద్దరు మగ్గుడు వ్యక్తు[illegible] వరిగెత్తుకొంటూవెళ్ళి కాలువలో అమెను కప్పి వేసి ఇంటికి తీసుకొచ్చారట. అయితే అమె మరో మూడు రోజులు పాడుగు పాడు అలానే వరిగెత్తడం వీళ్ళు అమెను పట్టుకొని రావడం జరిగింది అమెకు అర్థరాత్రి ఉన్నట్లే ఇద్దరూ జరిగింది ఇంట్లోని పిల్లలు భయ భ్రాంతులై చుట్టుప్రక్కల వారికి ఈ మంత్రాల విషయాలు చెప్పడంతోటే శంకరయ్యను పైటకు లాగి రమ్మన్నారు. దాంతో జరిగిన విషయాన్ని వేసిన పథకాన్ని అతను పూస గుచ్చినట్టు చెప్పేశాడు వెంటనే మాంత్రికుడు సర్వింహారెడ్డి పట్టి కొట్టి ప్రజలు బడిపేశారు.

వాగేశ్వరరావు సూచయ్యను పిలిపించి అసలు సంగతి చెప్పారు. ఆయనకూడాకొద్దిగామంత్రాలుతంత్రాలు వస్తాయి కనుక సర్వింహారెడ్డిని ఎదుకు గుండా కూర్చొ బెట్టుకొని అతని మంత్రాలను కూడా తగ్గిస్తే కొట్టాడు. వెంటనే అమె మామూలు మనిషయింది. చివరికి సర్వింహారెడ్డిని కూడ బజారులో కర్నంగా ఊరేగించి పన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

సెప్టిక్ ట్యాంక్ ప్రేలి 12 మందికి గాయాలు

బొంబాయి, నవంబరు 2:

థానేజిల్లా ప్రాంతంలోని కాంపీలో సెప్టిక్ ట్యాంక్ ప్రేలి 12 మంది పిల్లలు గాయపడ్డారు. బాణసంచా కాలుస్తుండగా విస్ఫు రవ్వలు సెప్టిక్‌ట్యాంక్‌లో పడిగాస్ అంటుకోవడం వల్ల ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన పిల్లలలో ఇద్దరుబాలురు. ముగ్గురు వారికంటే తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చేర్చారు.

కొస్తా ఆంధ్రలో విస్తృతంగా వర్ష సూచన

విశాఖపట్నం, నవంబరు 2:

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన పరిణామం వచ్చే 24 గంటల్లో కోస్తా ఆంధ్రలో విస్తృతంగా వర్షాలు పడవచ్చని యిక్కడి వాతావరణ కార్యాలయం ప్రతినిధి చెప్పారు.

విశాఖపట్నంలోను, చుట్టు ప్రక్కల గత రాత్రి నుండి వర్షం పడుతోంది. పట్టణంలో గత 24 గంటల్లో 11 సెం.మీ. వర్షం కురిసి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. దీంతో దీపావళి పిల్లలకు అంత పుష్కలాహరంగా లేకపోయింది.

కళింగ పట్నంలో కూడ 11 సె.మీ. వాన పడింది.

20 మంది పిల్లలు మృతి

వరంగల్లు, నవంబరు 2:

మెదక్ జిల్లా వ్యాధిపోకి వరంగల్లు ఎం.జి.ఎం. ఆస్పత్రిలో చేరిన 48 మంది పిల్లలలో 20 మంది మరణించారని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి ప్రతిభాభారతి తెలిపారు. వ్యాధి వివారణకు కనుగుర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. (కం)

బారత్‌కు అమెరికా కంప్యూటర్ల అమ్మకం

వాషింగ్టన్, నవంబర్ 2:

అమెరికాలో అయోరయ్యే సూపర్ కంప్యూటర్లను భారత దేశానికి అమ్మాలని రీగన్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని నిబంధనలు పూర్తయిన తర్వాతనే వీటి అమ్మకాన్ని చేపట్టాలని భారత విరించారు.

'భద్రతకు సంబంధించిన కనుక సూక్ష్మ పాటిస్తే మేము భారత్‌కు సూపర్ కంప్యూటర్లు విక్రయించగలం" అని వాణిజ్య మంత్రి శ్రీ మాల్కోమ్ బాల్‌డ్రిజ్ ఇటీవల ఇక్కడ చెప్పారు.

5 లారీల కలప దహనం

హైదరాబాద్, నవంబర్ 2:

ఆదిలాబాదు జిల్లా, నిర్మల్ కాగజ్‌నగర్ సమీపంలోని కంజరి గ్రామం వద్ద అక్టోబరు 28 తేదీ అర్ధరాత్రి సమ్మెలో ఐదు. 2.5 కోట్లు విలువచేసే ఐదు లారీలలోని వెడుకు అంతర కలపను కాల్చివేశారు.

అదిలాబాద్, నెల్లంపల్లి మండి అగ్నిమాపక దళంవారు యంత్రాలతో వెళ్లి మంటలను ఆర్పారు. కారిపోయిన కలప నిర్మల్ కాగజ్ మిల్స్‌ది.

వరంగల్లు జిల్లాలోని 48 మందలాల్లో కరువు

వరంగల్లు, నవంబరు 2:

వరంగల్లు జిల్లాలో గోవిందరావుపేట మండలాలు మినహా మిగిలిన 48 మండలాల్లో తీవ్రంగాఉన్న దుస్థితి అ ప్రాంతాలను దుర్భిక్ష ప్రాంతాలుగా గుర్తించాలని సిపార్సు చేశామని జిలా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ బావులను మరో 6600 లం విద్యుత్ కనెక్షనులు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని కోరింది. తెలుగు గ్రామీణ శాంతి పరిరక్షణ 7044 పనులు చేపట్టామని చెప్పారు. (కం)

త్రిపురా, నవంబరు 2:

ఏలాకూడు కాలువలో నాటుపడవ బల్లకిందులై ఒక కేరళకి మహాదాద్యారితో బోటు అతుగురు కాలువలో మునిగిపోయి మరణించారు.

2 లారీల ప్రమాదంలో ఐదుగురి మృతి

నంద్యాల నవంబర్ 2:

కర్నూలు జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ శ్రీ వరద రాజులరెడ్డిని పరామర్శించడానికి వస్తున్న ఇద్దరు ప్రముఖులు గురువారం కర్నూలు జిల్లా పెద్దకొట్టాల వద్ద జరిగిన రెండు లారీల ప్రమాదంలో మరణించారు.

నంద్యాల మీదుగా ప్రొద్దుటూరు వెడుతున్నారు. కర్నూలు పెట్రోల్ అయిపోయి పెట్రోల్ పోయించుకొని వస్తూండగా ఈ ప్రమాదం జరిగింది. మరణించిన వారి వివరాలు బాజమియా (30), నారాయణ రెడ్డి (10, మున్సీంఖరప్‌మజాసాబ్ (35) పూరించారు ఎర్రగుట్లగ్రామనివాసులుడుస్తున్నవల్లికీపించిన నాగమల్లా రెడ్డి (40), కర్నూలు గ్రామ నివాసి చిన్న ఓబులరెడ్డి (30).

కర్నూలు జిల్లా ఓర్వకల్లు పోలీసులు సమాచారం చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. (కం)

20 మంది పిల్లలు మృతి

వరంగల్లు, నవంబరు 2:

మెదక్ జిల్లా వ్యాధిపోకి వరంగల్లు ఎం.జి.ఎం. ఆస్పత్రిలో చేరిన 48 మంది పిల్లలలో 20 మంది మరణించారని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి ప్రతిభాభారతి తెలిపారు. వ్యాధి వివారణకు కనుగుర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. (కం)

బారత్‌కు అమెరికా కంప్యూటర్ల అమ్మకం

వాషింగ్టన్, నవంబర్ 2:

అమెరికాలో అయోరయ్యే సూపర్ కంప్యూటర్లను భారత దేశానికి అమ్మాలని రీగన్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని నిబంధనలు పూర్తయిన తర్వాతనే వీటి అమ్మకాన్ని చేపట్టాలని భారత విరించారు.

'భద్రతకు సంబంధించిన కనుక సూక్ష్మ పాటిస్తే మేము భారత్‌కు సూపర్ కంప్యూటర్లు విక్రయించగలం" అని వాణిజ్య మంత్రి శ్రీ మాల్కోమ్ బాల్‌డ్రిజ్ ఇటీవల ఇక్కడ చెప్పారు.

రాజమండ్రిదగ్గర గోదావరిలో క్రీడాశేషులు శ్రీ టి. అంజయ్య చితాభస్మాన్ని నిమజ్జనం చేస్తున్నప్పటి దృశ్యం. రాష్ట్రీయజన కాంగ్రెస్(బ) అధ్యక్షుడు శ్రీ వాలిన సూర్యభాస్కరరావు మాజీమంత్రులు శ్రీ కె. సత్యనారాయణరాజు, బత్తిన సుబ్బారావులను చిత్రంలో చూడవచ్చు.

జనవరి లేక ఫిబ్రవరిలో మండల ఎన్నికలు

రాజమండ్రి, నవంబర్ 2:

రాష్ట్రంలో పంచాయతి మండల ఎన్నికలు వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి మొదటి వారంలో జరిగేవన్నటి ఇక్కడి ప్రజలు ఊహిస్తున్నారు. దానికి కారణం ఇటీవల ప్రభుత్వ సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు వినియోగించడానికిగాను వివిధ ప్రభుత్వ కార్యాలయాలనుండి సిబ్బంది తాత్కాలిక ఆయాకాలకు అడిగినట్లు తెలియడమే. ఈ సందర్భంగా పంచాయతిమండల కార్యాలయాలను ఎలాంటి ప్రచారంలేకుండా నవంబరు 1వ తేదీన తాత్కాలికంగా ఆయా రెవెన్యూ మండలాల కార్యాలయాలలోనే ప్రారంభించి వచ్చిన ఊహాగానాలు నిజమవుతాయి. పంచాయతి మండల కార్యాలయాల ప్రారంభంపై ప్రజలు కోర్టులకు వెళ్ళే అవకాశంలేకుండా చేయడమే దాని ఉద్దేశ్యమని తెలుస్తోంది. వచ్చే మండల ఎన్నికలలో గెలిచేందుకు తెలుగుదేశం పార్టీ తీవ్రమైన కృషి చేస్తోంది.

వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమున్న పంచాయతి సమితి, జిల్లా పరిషత్ స్పెషల్ ఆఫీసర్లను తొలగించి, నామినేటెడ్ బాడీలను నియమించనున్నట్లు తెలిసింది. గతంలో ఒకేసారి ఐదు సంవత్సరాలకు మంజూరు చేసిన రేషన్ కార్డులను జనవరి నుండి చెల్లాటాలు లేకుండా రద్దు చేసి, వాటి స్థానంలో ఫోటో రేషను కార్డులు అమలులోకి వస్తాయని, వీటిని ఎమ్మెల్యేలు ఎం. పి. లు వంటి వారి దృవీకరణ అవసరమని ప్రకటించటం జరిగింది. ఇందు వలన స్థానిక రాజకీయ నాయకుల పలుకుబడి పెరుగుతుంది. వచ్చే మండల ఎన్నికలలో తమ పలుకుబడి ఉపయోగించి తమ పార్టీ అభ్యర్థి గెలవు కోసం వారు ప్రయత్నించే అవకాశం ఉంది. కనుక ఈసడ్డకికి స్వస్తి చెప్పి పాతకార్డులను కొనసాగించాలని, కార్డులు లేనివారికి కొత్తగా దరఖాస్తుచేస్తే, వారికి మాత్రం ఫోటోలు బిందన అమలు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. (కం)

కేంద్ర మంత్రులు కార్యదర్శులకు శిక్షణా సమాప్తం

హైదరాబాదు, నవంబరు 2:

కేంద్ర మంత్రులు, కార్యదర్శులకు ఇక్కడి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో ప్రారంభించిన ఆదరోజాల వర్క్‌షాపు నిన్న ముగిసింది. నలుగురు కేంద్ర మంత్రులు, ఎనమండుగురు కార్యదర్శులు తొమ్మండుగురు ఆదనపు కార్యదర్శులు ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు.

వర్క్‌షాపు ద్వారా తాము పొందిన అనుభవం అవసరసామాన్యమైందని అందరూ పాల్గొన్న కొందరు చెప్పారు. రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన ఎనమండుగురు గ్రామస్థులతో ఒక రోజు పూర్తిగా సాగిన సంభాషణను వారు పదగుడ్డుంచుకోగలమన్నారు.

యాఖుత్‌పురా కాలనీకి శాశ్వత డ్రైనేజి పథకం

హైదరాబాద్, నవంబరు 2

యాఖుత్‌పురా కాలనీలో సహా మరో రెండు బస్తీల్లో పడ్డివిడి లక్షల రూపాయల అప్పుతో శాశ్వత డ్రైనేజి పథకం చేపడుతున్నామని యాఖుత్‌పురా మజ్లిస్ కార్పొరేటర్ శ్రీ రహమత్ హుస్సేన్ నైదు తెలిపాడు.

యాఖుత్‌పురా డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నాయని ఆయన దానికి కార్పొరేషన్ తనకిస్తున్న సహకారాన్ని ఆయన తన కృతజ్ఞత తెలిపాడు.

ఇదియే కాకుండా యాఖుత్‌పురా డివిజన్‌లో నీటి ఎద్దడిని, టోయిలెట్ సౌకర్యాల సమస్యను ఎప్పటికప్పుడు తీర్చడం జరుగుతున్నదని కూడా ఆయన తెలిపాడు. (కం)

ఎల్లోరా ఎక్స్‌ప్రెస్‌కు అదనపు స్లీపరు బోగీ

హైదరాబాద్, నవంబర్ 2

విశాఖపట్నం - మన్నార్ గుడి మధ్య నెం. 95/96 ఎల్లోరా ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక అదనపు పాడిక రెండవ తరగతి స్లీపరు బోగీని ఏర్పాటు చేశారు. ఇందులో 24 బర్త్‌లైన పడ్డలు. 82 జిల్లా స్టేషనులు. ఈ కొత్త బోగీని నవంబరు 1 నుండి విశాఖపట్నం నుండి, నవంబరు 8 నుండి, మన్నార్ గుడి నుండి నడుపుతారు.

పాత బస్తీకి మరో సంచార గ్రంథాలయం

హైదరాబాదు, నవంబరు 2

నగర గ్రంథాలయ సంస్థ, పబ్లిక్ యూత్ షా అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ ఆర్థిక సహాయంతో పాత బస్తీ ప్రజల కోసం సంచార గ్రంథాలయాన్ని ప్రారంభిస్తోంది. దీనికి అధారిటీ రు. 2లక్షలు మంజూరు చేసింది. ఒక మినీ బస్సును సంచార గ్రంథాలయంగా చేసనిర్వహిస్తారు. పుస్తకాలు, సిబ్బంది. బాహాసంబంధ్రహణ వ్యయాన్ని గ్రంథాలయ సంస్థ భరిస్తుంది

మరణానికి దారి తీసిన సంతోషాతిరేకం

అత్మకూరు, నవంబర్ 2

వరదప్రాంతెక్టు రోడ్డు క్రింద ప్రాదీపం పేస్తున్న భూమికి నష్టపరిహారంగా ప్రభుత్వం చెల్లించిన రు. 18 వేలు చేతికి అందగానే సర్దార్ ఆనందం పట్టలేక పోయాడు. బాలాకాలంతిబ్బుకోసం ఎదురు చూసి ఆశలు వదలుకున్నాక అంత డబ్బు ఒకేసారి చేతికి అందటంతో అతడు ఉక్కిరి బిక్కిరై పోయి క్షణ అదిక దివరిక్షణ పడిపోయట్టు తెలిసింది. (కం)

చక్కెర పరిశ్రమలో ఒకేవిధమైన సర్వీసు నిబంధనల ఆవశ్యకత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 2:

పంచదార పరిశ్రమలలో ఒకే విధమైన సర్వీసు నిబంధనలు, ఒకే రకమైన ఉత్తర్వులు రూపొందించటానికి వీలుగా షుగర్ యూనియన్ ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచదార పరిశ్రమ కార్మికుల సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

సి. ఐ. టి. యు. నాయకుడు శ్రీ త్రిపురి, ఏ.ఎన్.టి.యు.సి. నాయకుడు శ్రీ వెంకయ్య నిన్న సాయంకాలం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు ఒక వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. తమ సమస్యల గురించి సి.ఐ.టి.యు. కార్యదర్శి శ్రీ పి.రామారావురెడ్డి ముఖ్యమంత్రికి వివరించారని కూడా వారు పేర్కొన్నారు.

వేతన సవరణ ప్రకటించిన తాత్కాలిక వృత్తి సొంత పొరపాటు తీసికొని పరిష్కరించాలని వారు రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో పంచదార పరిశ్రమ కార్మికులకు పొయిజిత్తు రు. 1.65 పైబడి తక్కువ ఇవ్వకుండా అదేకాలు జారీ చేయాలని కూడా వారు కోరారు. వచ్చే విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పొడిగించమని కూడా వారు కోరారు.

ఇది ఇలా వుండగా కడప సహకార చక్కెర కర్మాగారంలో పెట్టుబడి కొరత వలన ఒక్కో కార్మికుడికి అయిదు వేల రూపాయలైనా జీతాలు అతర పిల్లింపులు చెల్లించవలసివున్నాయని వారు పేర్కొంటూ వీటి చెల్లింపు కోసం తక్షణ తక్షణ తీసికోవాలని విజ్ఞప్తి చేశారు.

అదే వేళ సర్వీసులున్న ప్రతి కార్మికుడికి ఉద్యోగాన్ని క్రమబద్ధం చేయాలని పంచదార పరిశ్రమలో కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేయాలని శ్రీ త్రిపురి విజ్ఞప్తి చేశారు.

వేతన సంఘం చేసిన సిఫారసులను గత ఆగస్టు ఒకటి నుంచి అమలు పరచాలని శ్రీ వెంకయ్య కోరారు.

ఎస్జీఓలపట్ల ముఖ్యమంత్రి సవతితల్లి ప్రేమ

అదోని, నవంబరు 2:

ఎస్జీఓల పట్ల ముఖ్యమంత్రి సవతి తల్లి ప్రేమ చూపిస్తూ, కక్ష సాధింపు ధోరణిని అవలంబిస్తున్నారం కర్నూలు జిల్లా ఎస్జీఓల సంఘం అధ్యక్షుడు శ్రీ బండోదిరం ఆరోపించాడు. ఇక్కడ జరిగిన ఎస్జీఓల సభలో ప్రసంగిస్తూ ఆయన ఎస్జీఓల పట్ల ప్రభుత్వంవిద్యక్ష ధోరణిని అవలంబిస్తోందని అన్నాడు. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళు ఇచ్చి ఎస్జీఓల నుండి విడదీయడంవంటి కక్షసాధింపు తర్యలతో ప్రభుత్వమే తమను సమ్మెకు సిద్ధమయ్యేలా కవ్విస్తోందని ఆరోపించాడు. ఎక్కువ, తక్కువ జీతాల తెచ్చుకుపోవాలని మధ్య వ్యత్యాసాలు తొలగించాలని, అర్హమైన జీతాల స్కేళ్ళను సవరించాలని డిమాండ్ చేశాడు. ఎస్జీఓలందరు 5వ తేదీనుండి జరిగే సమ్మెలో పాల్గొనాలని కోరాడు.

మూడువేల పుటలు గల వేతనసవరణ సంఘం నివేదికను మంత్రివర్గం ఒక్కరోజులో చర్చించడం, ఆమోదించి ఒకే రోజున అంగీకరించడం ఆశ్చర్యకరంగా వుందని, అసలు అది నిజమైన నివేదిక కాదేమోనని అనుమానించవలసి వస్తోందని జిల్లా ఎస్జీఓల సంఘం కార్యదర్శి శ్రీ పరిమళరావు అన్నారు. జీతాలలోనే అవకతవకలను సవరించమని కోరితే అవి ఎక్కువయ్యాయని, ఎన్జీఓలకు రీగ్రూపింగ్ స్కేళ్ళు ఇస్తే క్రమశిక్షణ లోపిస్తోందని, వేతన సవరణ సంఘం నివేదిక ఎక్కువ జీతాలవారికి మేలు కలిగించిందని, తక్కువ జీతాల వారికి ఇది నష్టకరమని ఆయన అన్నారు.

కనీస జీతం రు. 750 ఉండాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ జరగాలని, కొత్త జీతాలు జనవరి 1వ తేదీ నుంచి అమలు చేయాలని, ఆటోమాటిక్ అడ్వాన్స్ మెంటు, ఇంక్రిమెంట్లకు మొత్తం సర్వీసును పరిగణలోకి తీసుకోవాలని, అదనపుదనపరి రూపాయలు జీతం పెంచుకునే జారీకి మొదటి తరగతి కొనుగోళ్ళకు తగిన చేయాలని ఆయన డిమాండు చేశాడు. కొత్త స్కేళ్ళను అమలు పరచడానికి రు 112 కోట్లు అర్థపడుతుందని చెప్పితే ముఖ్యమంత్రి రు130 కోట్లు అవుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఇంటి అద్దె భత్యంలో కూడా అవకతవకలు తొలగించాలని కోరారు.

83 సంఘాలు సమ్మెకు నోటీసు ఇవ్వగల అరిగిందని, ప్రభుత్వం సమ్మెను చేదు కార్యేదుకు సంఘాలలోని ఐకమత్యాన్ని దెబ్బతీసి ప్రయత్నం చేస్తోందని, దానికి పట్టులందరూ తొగరూ తక్కక సహించి సమ్మెకు సమాయత్తం కావాలని ఆయన కోరారు.

అదోని పట్టణ ఎస్జీఓల సంఘం అధ్యక్షుడు శ్రీ బాలాజియా పలుకు అధ్యక్షత వహించారు. సమ్మెకు బాధ్యత గరగతి సిబ్బంది మద్దతు ఇవ్వాలని జిల్లా బాధ్యత తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆనంద్ కోరాడు. ఎస్జీఓల సంఘం కార్యదర్శి శ్రీ శర్మ ధన్యవాదాలు తెలిపారు. (కం)

త్రివేంద్రంలో నన్నయ భవనానికి తెలుగు విశ్వవిద్యాలయ నిధులు

విశాఖపట్నం, నవంబరు 1

త్రివేంద్రంలో తయారవుతున్న నన్నయ స్మారక భవనానికి, పరిశోధన కేంద్రానికి తెలుగు విశ్వవిద్యాలయం రు. 2.50 లక్షలు మంజూరు చేసినదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ గవిమద్దకృష్ణను నాయుడు చెప్పారు. విశాఖపట్నంలో పౌరాణిక బాణ పోటీలను ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు. తెలుగు విశ్వవిద్యాలయం కేవలం లలిత కళల అభివృద్ధికి మాత్రమేకాక తెలుగు భాషా సంస్కృతుల వ్యాప్తికికూడా కృషి చేస్తుందని, ఆ కృషిలో భాగంగానే నన్నయ స్మారక భవనానికి, రిసెర్చి సెంటర్‌కు నిధులు మంజూరు చేశామని ఆయన అన్నారు. (కం)

ఎల్జీఓ సంఘం ఆధ్వర్యంలో నేడు సర్వీసు నిబంధనల దినం

హైదరాబాదు, నవంబరు 2:

ఎల్జీఓ సంఘం ఆధ్వర్యంలో నేడు సర్వీసు నిబంధనల దినం పాటించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన ప్రకటనలో ఇలా అన్నారు.

ఉద్యోగుల సర్వీసు నిబంధనలు ఏ రోజు ఎలా ఉన్నా, ఆ రోజు ఎలా ఉన్నా, ఈ రోజు ఎలా ఉన్నా, రేపు ఎలా ఉండబోతుందో అని ఆందోళన పడుతూ